క్లుప్తంగా

సీపీని కలిసిన సీఐలు




జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్: జనగామ పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.రఘుపతిరెడ్డి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంరతం సీపీకి పూల మొక్కను అందజేశారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నూతన సీఐ ముస్కు రాజు సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ సీఐగా ముస్కు రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఘన్‌పూర్ సీఐగా పనిచేస్తున్న సట్ల రాజు బదిలీపై హైదరాబాద్ డీజీ ఆఫీస్‌కు బదిలీపై వెళ్లగా రామగుండం నుంచి ముస్కు రాజు బదిలీపై స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం బాధ్యతలు స్వీకరించారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్‌ను శనివారం రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐకి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో అభినందించారు. సీఐని కలిసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ కావటి భాస్కర్‌యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మంద రమేష్, మినుముల వెంకట్‌రెడ్డి, కర్నె అశోక్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



బచ్చన్నపేట: మండలంలోని ఇటుకాలపల్లి, నక్కవానిగూడెం, నారాయణపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ అల్వాల ఎల్లయ్య తెలిపారు. శనివారం కమిటీలను ఎన్నుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. కమిటీ అధ్యక్షులుగా మ్యాక కిష్టయ్య, బోడపట్ల అయిలయ్య, పరిదే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా జేరిపోతుల రాజు, కొయ్యడ శ్రీనివాస్, కొండం పర్శ రాములు, యూత్ అధ్యక్షులుగా జేరిపోతుల బాబు, బొట్టు అనిల్‌కుమార్, బండ్రు కరుణాకర్, మహిళా అధ్యక్షురాలుగా దూడల పద్మ, అరుకల కలావతి, పొన్నబోయిన అరుణ, ప్రధాన కార్యదర్శి తలారి లచ్చవ్వ, జంగిటి కల్యాణి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు నిడిగొండ శ్రీనివాస్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, బాలకిషన్‌గౌడ్, బండకింది హరిబాబుగౌడ్, వేణు వందన ,చెరుకూరి శ్రీనివాస్, నరేష్ , మహాత్మాచారి , కృష్ణ పాల్గొన్నారు.

బాలరాముడిని దర్శించుకున్న పాలకుర్తి వాసులు



పాలకుర్తి: అయోధ్యలోని బాలరాముడిని పాలకుర్తికి చెందిన భక్తులు దర్శించుకున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీరాముడి దర్శనం కోసం 300 మంది పాలకుర్తి నుంచి వెళ్లడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, రవి కుమార్, ఆకుల రమేష్, ఇమ్మడి దామోదర్, రాజమౌళి, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని ఓంసార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లుగా గైనకాలజిస్టు అవిరినేని అపర్ణ శనివారం తెలిపారు. ఉదయం నుంచి నిర్వహించే ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు, మాజీ సర్పంచ్ దూడల యాదగిరిగౌడ్ (64) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సమాచారం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్యగౌడ్ శనివారం సంఘం నాయకులతో కలిసి ఖిలాషాపూర్ చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మౌలిక సదుపాయాల కల్పనతో ప్రగతి

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వంలో పల్లెల రూపు రేఖలు మార్చి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘనసీయమైన ప్రగతి సాధించడంలో పంచాయతీ పాలకవర్గం చరిత్రలో నిలిచేలా తనదైన ముద్రవేసుకుందని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, జెడ్పీటీసీ పల్ల భార్గవి సుందర్‌రామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో ఇటీవల పదవీకాలం ముగిసిన ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ఘనసత్కారం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారిద్దరు మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో నాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు సహకారంతో శాశ్వత ప్రాతిపదికన ఊరూరా గ్రామ పంచాయతీలు, వైకుంఠధామాలు, చెత్తసేకరణ షెడ్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్, ట్రాలీలు, హైమాస్ట్ లైట్లు, మొక్కల పెంపకం, అంతర్గత రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, సైడ్ డ్రెయినేజీలతోపాటు ఇంటింటా సురక్షిత తాగునీరు అందించడం గ్రామ సర్పంచ్‌లకే దక్కుతుందని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రవి, మండల అధికార ప్రతినిధి హన్మంతు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన మాజీ సర్పంచ్‌లతో జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ బస్వ సావిత్రి

పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరి

కొడకండ్ల: నిర్దేశిత వయస్సు వరకు పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని వైద్యాధికారి హరికృష్ణ అన్నారు. శనివారం చెరువుముందు తండాలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్‌ను ఆయన పరిశీలించారు. క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించేలా తల్లిదండ్రులకు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తెలియజేస్తూ నూరు శాతం లక్ష్య సాధనకై కృషి చేయాలని ఆయన సూచించారు. ఏఎన్‌ఎంలు కళ్యాణి, చైతన్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న హరికృష్ణ

బంద్‌ను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కూనూర్, తిడుగు, కోనాయిచలం గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులతో కలసి ఆయన బంద్ కరపత్రాలను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాగ శ్రీను, బుల్లె కృష్ణంరాజు, సమ్మయ్య, రమేష్, సత్తయ్య, గోపాల్, కుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతరను ప్రశాంతంగా నిర్వహిద్దాం..

చిల్పూరు: జాతర కమిటీ, గ్రామస్తులు, పోలీసులు, అధికారులు పరస్పర సహకారంతో జాతరను ప్రశాంతంగా నిర్వహిద్దామని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ సుందరగిరి శ్రీనివాస్‌రావు అన్నారు. లింగంపల్లి జాతర ప్రాంగణాన్ని శనివారం రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై వినయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా దేవతల గద్దెవద్ద పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా దేవాదాయ శాఖ, జాతర కమిటీ బాధ్యులు చూడాలన్నారు. ఈఓ చిందం వంశీ, ఎంపీటీసీ కంకటి రవి, చైర్మన్ కండ్లకోలు బాలరాజు, వైస్ చైర్మన్ రావులపల్లి వెంకన్న, అపరాదపు రాజు ఉన్నారు.

జాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

లింగంపల్లి సమ్మక్క–సారలమ్మ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం ఈఓ చిందం వంశీ ఆవిష్కరించారు. గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాదాయ శాఖ సిబ్బంది కుర్రెంల మోహన్, రాజేందర్‌రెడ్డి, రాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవి,చైర్మన్ కండ్లకోలు బాలరాజు, వైస్ చైర్మన్ రావులపల్లి వెంకన్నలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు.

ప్రచార రథం ప్రారంభం..

లింగంపల్లి జాతర ప్రచార రథాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓ వంశీ, ఘన్‌పూర్ ఎంపీటీసీ దయాకర్, నాయకులు బాలరాజు, కంకటి రాజన్న, చాతెల్లి రజాక్, రవీంద్రాచారి, గాజుల రజని, కంకటి నరేందర్, కందుకూరి రాజు పాల్గొన్నారు.



గద్దెల వద్ద పూజలు చేస్తున్న ఏసీపీ

‘అక్రమంగా పట్టా పొందిన వ్యక్తిపై చర్య తీసుకోండి’

తరిగొప్పుల: నకిలీ పత్రాలతో అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తిపై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామానికి చెందిన పలువురు రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ గ్రామ శివారులో సర్వేనంబర్ 146లో 5–11 ఎకరాల భూమిని 1985లో గ్రామానికి చెందిన బోగ గౌరమ్మ వద్ద తమ పూర్వీకులు కావటి వెంకటయ్య, భూమయ్య, ఎల్లయ్య, వీరయ్య, సిద్దయ్య కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు అట్టి భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కాగా, గ్రామానికి చెందిన బోగ గౌరమ్మతో ఎలాంటి రక్తసంబంధం లేనటువంటి బోగ కిష్టయ్యను గౌరమ్మ వారసురలుగా నకిలీ అఫిడవిట్ చేయించిన బాషబోయిన రమేష్ తన పేరున 5–11 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని చెప్పారు. రిజిస్ట్రేషన్ పత్రాలతో 2019 సాదాబైనామాలో పట్టా చేయించుకున్నాడని తెలిపారు. ఈ విషయమై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తగు చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమని అన్నారు. నిరసన కార్యక్రమంలో కావటి సిద్దిమల్లు, వెంకట సిద్దులు, కావటి రాజు,బొల్లవేని సిద్దయ్య, కావటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

వెంకటయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



దేవరుప్పుల: ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు దశాబ్దాల కిందట సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో ప్రజాసమస్యల సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వేషమల్ల వెంకటయ్య మృతి తీరని లోటని రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బత్తుల సత్తయ్య అన్నారు. శనివారం మండలంలోని ధర్మాపురంలో వెంకటయ్య మృతదేహంపై అయనతోపాటు పలువురు ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. అంత్యక్రియల్లో పలు పార్టీ నాయకులు గండిపల్లి యాకయ్య దొపాటి రవి, నర్సయ్య, కొమురయ్య, పులిగిల్ల యాకయ్య ,నర్ర యాదగిరి, వంగాల చిన్న యాదయ్య,పైండ్ల యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: సీపీఎం సీనియర్ నాయకుడు లింగనబోయిన వెంకటయ్య(85) మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. నాయకులు కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, తొడెంగల ఐలయ్య, కత్తుల రాజు, కుర్ర ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

గూడూరులో..



పాలకుర్తి: సీపీఎం సీనియర్ నాయకుడు సంగెం జ్యోతి సోమయ్య మృతి పార్టీకి తీరని లోటని నాయకులు అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సోమయ్య (60) మృతి చెందాడు. శనివారం మృతదేహాన్ని సీపీఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య మాట్లాడుతూ జిల్లా మాజీ శాసన సభ్యుడు ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, మంతెన నారాయణ రెడ్డితో కలసి ఉద్యమాల్లో సోమయ్య పని చేశారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమ సత్యం, జ్యోతి ఉపేందర్, సోమ అశోక్, మాసం పల్లి నాగయ్య తదితరులు ఉన్నారు.

కాల్వల పునరుద్ధరణ పనులు

లింగాలఘణపురం: మండలంలోని పటేల్‌గూడెంలో చెరువు నుంచి వచ్చే పారకం కాల్వలను రైతులు ఆక్రమించుకుని పంట పొలాల్లో కలుపుకోవడంతో చెరువు కాల్వల్లో నీరు వెళ్లకపోవడమే కాకుండా గ్రామానికి సంబంధించిన మురికి నీరు కూడా ఎక్కడికి వెళ్లకుండా గ్రామ పరిసరాల్లోనే నిలిచిపోవడంతో దోమలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాల్వల ఆక్రమణపై ఇటీవల తహసీల్దార్ వినయలతకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన తహసీల్దార్ రెండు రోజులుగా సర్వేయర్ సంపత్‌తో సర్వే చేయించి ఆక్రమణకు గురైన కాల్వను గుర్తించి తిరిగి పునరుద్ధరించారు. యథావిధిగా గ్రామంలోని మురికి నీటితో పాటు చెరువు కాల్వల నీరు కూడా వెళ్లడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోఏళ్ల క్రితం ఆక్రమణకు గురైన కాల్వలను పునరుద్ధరించిన తహసీల్దార్ వినయలతకు ఎంపీటీసీ సిద్దు, మాజీ ఎంపీపీ శిరీష రాజు, మాజీ సర్పంచ్‌లు దేవేంద్రమోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, బుచ్చయ్య, వీరస్వామి తదితర గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



పటేల్‌గూడెంలో ఆక్రమణకు గురైన చెరువు కాల్వను పునరుద్ధరిస్తున్న సిబ్బంది

అక్రమ అరెస్టులతో భూపోరాటాన్ని ఆపలేరు

జఫర్‌గఢ్: అక్రమ అరెస్టులతో భూ పోరాటాన్ని ఆపలేరని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. భూ పోరాటం విషయంలో శుక్రవారం అర్ధ రాత్రి పోలీసులు తనను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. అక్రమ అరెస్టులతో భూ పోరాటాన్ని అపాలని చూడడం ఏమాత్రం సరికాదన్నారు. అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు కమ్యూనిస్టు నాయకులపై పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేయాలని చూడడం ఎంతవరకు సమంజసమన్నారు. మునలయ్య, రడపాక కరుణాకర్, యాకయ్య, కుమారస్వామి, మల్లయ్య, ఎడ్ల వెంకటనర్సు, శ్రీను, రెడ్యా, శ్రీకాంత్, దశ్రు ఉన్నారు.

మెరుగైన విద్యాబోధన అభినందనీయం



విద్యార్థులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్: విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీఅరబిందో పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం కరస్పాండెంట్ వి.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లిలో దుర్గామాతకు గ్రామస్తులు ఘనంగా బోనాలను చేసినట్లు మాజీ సర్పంచ్ పంజాల తారశ్రీధర్‌గౌడ్ తెలిపారు. శనివారం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు దుర్గామాతకు బోనాలను చేసి తీసుకెళ్లి సమర్పించి రాత్రిళ్లు అక్కడే ఉండి అమ్మవారి కథాపురాణాన్ని విని కల్యాణం తెలకించారని చెప్పారు. నేడు ఆదివారం గ్రామస్తులు వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్లనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఎస్సై కంకల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



బోనాలతో మహిళలు

సంక్షిప్త సమాచారం

తప్పిదాల సవరణకు చర్యలు

దేవరుప్పుల: ప్రజాపాలన దరఖాస్తులో వంట గ్యాస్ పథకం పొందే వినియోగదారుల నంబర్ తప్పిదాలను సవరించే కార్యక్రమం పూర్తయినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వడ్డెపల్లి ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం రాత్రి మండల కేంద్రంలో వంట గ్యాస్ కనెక్షన్ నంబర్ నమోదు తప్పిదాల సవరణ కోసం గ్రామ ప్రత్యేకాధికారిగా ఇంటింటా తిరిగి చర్యలు చేపట్టారు. కాగా, మండల ప్రత్యేకాధికారి కె.రాము పలు గ్రామాల్లో కొనసాగుతున్న గ్యాస్ వినియోగదారుల నంబర్‌ను మొబైల్ యాప్‌లో అనుసంధానం చేసే కార్యక్రమాన్ని పరిశీలించి సకాలంలో పూర్తి చేయడంపై సిబ్బందిని అభినందించారు.

దరఖాస్తు చేసుకోవాలి

పాలకుర్తి టౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్ బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఏఈ రణధీర్, జాటోత్ రమేష్ తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. పాలకుర్తి పంచాయతీకార్యాలయంలో ఉదయం 8 గంట నుంచి సాయంత్రం 5 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం ఓహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేశారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బందితో వాటర్ ట్యాంక్‌లలోని చెత్తాచెదారాన్ని తొలగించి నీటిలో బ్లీచింగ్ పౌడర్‌ను కలిపారు.

చికిత్స పొందుతున్న ఆర్‌ఎంపీ మృతి



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లికి చెందిన సీనియర్ ఆర్‌ఎంపీ డాక్టర్ మారెడుపాక వెంకట్రాంనర్సయ్య (75) రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. వెంకట్రాంనర్సయ్య మృతి పట్ల ఆర్‌ఎంపీ వైద్యులు, స్థానిక వ్యాపారులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆర్‌ఎంపీ వైద్యులు తదితరులు ఉన్నారు. మూడు నెలల క్రితమే అతని భార్య అనారోగ్యంతో మృతిచెందింది. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కాపర్ వైర్ చోరీ

కొడకండ్ల: మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ శివారులోని ఎస్ఎస్16 ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ చోరీ జరిగింది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే కరెంట్‌ను ఆఫ్ చేసి అందులోని రూ.50 వేల విలువచేసే కాపర్ వైర్‌ను దొంగిలించారు. ఈ విషయంపై స్థానిక ఏఈ తాటి రాములు పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన మూడు హైమాస్ట్ లైట్లను శనివారం ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్ ప్రారంభించారు. హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసినందుకు ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ అనుమల లక్ష్మి, ప్రత్యేక అధికారి బైరపాక నవీనలు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

చిల్పూరు: ఇళ్లు లేని నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రవంత్‌రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయిస్తూ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ పలు గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు కాంగ్రెస్ నాయకులు శనివారం పాలాభిషేకాలు చేశారు. ఎంపీటీసీ పాశం శిరీష సురేష్, తీగల మహేందర్, గడ్డమీది సురేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కట్కూర్ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ తమ్మడి శ్రీకాంత్ అనారోగ్యానికి గురికావడంతో తోటి ఫొటో గ్రాఫర్లు ఆర్థికసాయం అందజేశారు. మెదడులో రక్తం గడ్డకట్టి అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీకాంత్‌కు మండల యూనియన్ తరఫున చికిత్స కోసం ఫొటోగ్రాఫర్లు రూ.16 వేలు అందజేశారు.

సమాజ హితానికి పాటుపడాలి

దేవరుప్పుల: యువత సేవా కార్యక్రమాలతో సమాజ హితం కోసం పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి సూచించారు. శనివారం కృష్ణమూర్తి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల మహేష్, ఫత్తేపురం శేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం, కామారెడ్డిగూడెం యూత్ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ఆధ్వర్యంలో సీతారాంపురం శరణాలయంలో వృద్ధులకు పండ్లు, పంపిణీ చేశారు. ఉమేష్, మహేష్, సురేష్ ఆధ్వర్యంలో రూపొందించిన సీడీని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

జంగాను కలిసిన నాయకులు

పాలకుర్తి టౌన్: డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా మాజీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హనుమకొండలో మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్, యాకసోమయ్య, భాస్కర్, కిషన్‌నాయక్ ఉన్నారు.

‘పద్మశ్రీ’లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు హర్షణీయం

దేవరుప్పుల : జీవన మనుగడ కోసం కొసాగించే క్షేత్రస్థాయి కులవృత్తి సాంస్కృతిక కళాకారులకు కేంద్రం ప్రకటించిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి రూ.25 వేల ఫించన్ మంజూరు చేయడం హర్షణీయమని రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. శనివారం హైదరారాబాద్‌లో ఆయన స్వగృహంలో చిదుయక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు పట్టు వస్త్రాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మయ్యతో కలిగి ఉన్న 30 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసి అభినందించారు. ఈ కార్యక్రమలో గడ్డం వెంకటయ్య, ఉదయ్, హిమగిరి, మురళీకృష్ణ, బ్రహ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.




సమ్మయ్యను సన్మానిస్తున్న రమణాచారి

జాతరకు ఏర్పాట్లు పూర్తి

చిల్పూరు: మండలంలోని కొండాపూర్–శ్రీపతిపల్లిలో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క–సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాతర కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట రాజు తెలిపారు. శనివారం జాతర ప్రాంగణంలో చైర్మన్ మనోజ్‌రెడ్డి స్వయంగా రంగులు వేశారు. అనంతరం మాట్లాడుతూ మినీ మేడారంగా పేరొందిన జాతరకు ఈసారి రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కమిటీ బాధ్యులతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మోతె మహేష్, దేవేందర్, గాలి రాజు, పోతరాజు, రంగు రమేష్, అనీల్, కనుకయ్య, బూర రాజు, పులి సంపత్, కర్ణాకర్‌రెడ్డి, లొడెం అశోక్ తదితరులు ఉన్నారు.

జపయజ్ఞంలో పాల్గొన్న భక్తులు



బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి, బండనాగారం గ్రామాలకు చెందిన భక్తులు శతకోటి హరేరామ నామ జపయజ్ఞంలో శనివారం పాల్గొన్నారు. మండలం లోని పలు గ్రామాల నుంచి భక్తులు భజనలు, కీర్తనలు చేసుకుంటూ సిద్దిపేట జిల్లా మరుకూక్‌లోని భావానందపురంలోని పాండురంగాశ్రమానికి చేరుకుని జప పూజ చేశారు. స్వాములు జంగిలి అంజనేయులు, మహేందర్ రెడ్డి, అయిలయ్య, గాలి తిరుపతి, కాపర్తి హరిప్రసాద్, నర్సమ్మ, రాధమ్మ, బాలమల్లు తదితరులు ఉన్నారు.